| 18వ అధ్యాయము | | Luke Chapter 18 |
|---|---|---|
| వారు విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెననుటకు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను - | 1 | And he spake a parable unto them to this end, that men ought always to **pray**, and not to faint; Matt 7:7, 21:22, Mark 11:24, Luke 11:9,10, John 14:13, 15:7, 16:23, 1st John 3:22 |
| "దేవునికి భయపడకయు, మనుష్యులను లక్ష్యపెట్టక యుండు ఒక న్యాయాధిపతి ఒక పట్టణములో నుండెను. | 2 | Saying, ***There was in a city a judge, which feared not God, neither regarded man:*** |
| ఆ పట్టణములో ఒక విధవరాలును ఉండెను. ఆమె అతని యొద్దకు తరచుగా వచ్చి నా ప్రతివాదికిని నాకును న్యాయము తీర్చుమని అడుగుచు వచ్చెను, గాని | 3 | ***And there was a widow in that city; and she came unto him, saying, Avenge me of mine adversary.*** |
| అతడు కొంత కాలము ఒప్పకపోయెను. తరువాత అతడు నేను దేవునికి భయపడకయు మనుష్యులను లక్ష్యపెట్టకయు ఉండినను, ఈ విధవరాలు నన్ను తొందరపెట్టుచున్నది. | 4 | ***And he would not for a while: but afterward he said within himself, Though I fear not God, nor regard man;*** |
| గనుక ఆమె మాటి మాటికి వచ్చి గోజాడకుండునట్లు ఆమెకు న్యాయము తీర్తునని తనలో తాననుకొనెను. | 5 | ***Yet because this widow troubleth me, I will avenge her, lest by her continual coming she weary me.*** |
| మరియు ప్రభువిట్లనెను- "అన్యాయస్థుడైన ఆ న్యాయాధిపతి చెప్పిన మాట వినుడి. | 6 | And the Lord said, ***Hear what the unjust judge saith.*** |
| దేవుడు తాను ఏర్పరచు కొనిన వారు దివారాత్రులు తన్ను గూర్చి మొర్ర పెట్టుకొనుచుండగా వారికి న్యాయము తీర్చడా? | 7 | ***And shall not God avenge his own elect, which cry day and night unto him, though he bear long with them?*** |
| ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చును. వారి విషయమే గదా ఆయన దీర్ఘశాంతము చూపుచున్నాడని మీతో చెప్పుచున్నాను. అయినను మనుష్య కుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమి మీద విశ్వాసము కనుగొనునా?" | 8 | ***I tell you that he will avenge them speedily. Nevertheless when the Son of man cometh, shall he find faith on the earth?*** |
| తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన ఉపమాన రీతిగా: | 9 | And he spake this parable unto certain which trusted in themselves that they were righteous, and despised others: |
| "ప్రార్థన చేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్ళిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. | 10 | ***Two men went up into the temple to pray; the one a Pharisee, and the other a publican.*** |
| పరిసయ్యుడు నిలువబడి -దేవా, నేను చోరులును అన్యాయ స్థులును వ్యభిచారులునైన ఇతర మనుష్యుల వలెనైనను ఈ సుంకరి వలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. | 11 | ***The Pharisee stood and prayed thus with himself, God, I thank thee, that I am not as other men are, extortioners, unjust, adulterers, or even as this publican.*** |
| వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు, నా సంపాదనయంతటిలో పదియవ వంతు చెల్లించుచున్నానని తనలో తాను ప్రార్థించు చుండెను. | 12 | ***I fast twice in the week, I give tithes of all that I possess.*** **Matt 9:14, Mark 2:18, Luke 5:33** |
| అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు- "దేవా, పాపినైన నన్ను కరుణించుము" అని పలికెను. | 13 | ***And the publican, standing afar off, would not lift up so much as his eyes unto heaven, but smote upon his breast, saying, God be merciful to me a sinner.*** |
| అతని కంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్ళెనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించు కొనువాడు తగ్గింపబడును, తన్నుతాను | 14 | ***I tell you, this man went down to his house justified rather than the other: for every one that exalteth himself shall be abased; and he*** |

| | | |
|---|---|---|
| తగ్గించు కొనువాడు హెచ్చింపబడును" అని చెప్పెను. | | ***that humbleth himself shall be exalted.*** **Job 22:29, Prov 15:33, Prov 29:23, Dan 4:37, Matt 23:12, Luke 14:11** |
| తమ శిశువులను ముట్టవలెనని కొందరు ఆయన యొద్దకు వారిని తీసుకొని రాగా, ఆయన శిష్యులు అది చూచి తీసుకొని వచ్చిన వారిని గద్దించిరి. | **15** | And they brought unto him also infants, that he would touch them: but when his disciples saw it, they **rebuked** them. Matt 19:13, Mark 10:13 |
| అయితే యేసు వారిని తన యొద్దకు పిలిచి - "చిన్నబిడ్డలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానీయుడి, దేవుని రాజ్యము ఈలాటి వారిదే. | **16** | But Jesus called them unto him, and said, ***Suffer little children to come unto me, and forbid them not: for of such is the kingdom of God.*** **Psa 131:2, Matt 18:3, Matt 19:14, Mark 10:14, 1st Cor 14:20, 1st Pet 2:2** |
| చిన్న బిడ్డవలె దేవుని రాజ్యము అంగీకరింపని వాడు దానిలో ఎంత మాత్రమును ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అనెను. | **17** | ***Verily I say unto you, Whosoever shall not receive the kingdom of God as a little child shall in no wise enter therein.*** |
| ఒకఅధికారిఆయనను చూచి-సద్బోధకుడా, నిత్య జీవమునకు వారసుడగుటకు నేనేమి చేయవలెనని ఆయననడిగెను. | **18** | And a certain ruler asked him, saying, Good Master, what shall I do to inherit eternal life? |
| అందుకుయేసు "నేను సత్పురుషుడనని ఏల చెప్పుచున్నావు? దేవుడొక్కడేతప్ప మరి ఎవడును సత్పురుషుడు కాడు. | **19** | And Jesus said unto him, ***Why callest thou me good? none is good, save one, that is, God.*** |
| వ్యభిచరింప వద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, అబద్ధసాక్ష్యము పలుకవద్దు, నీ తలిదండ్రులను సన్మానింపు మను ఆజ్ఞలును ఎరుగుదువు గదా" అని అతనితో అనెను. | **20** | ***Thou knowest the commandments, Do not commit adultery, Do not kill, Do not steal, Do not bear false witness, Honour thy father and thy mother.*** **Ex 20:14,13,15,16,12** |
| అందుకతడు బాల్యము నుండి వీటన్నిటిని అనుసరించు చునే యున్నాననెను. | **21** | And he said, All these have I kept from my youth up. |
| యేసు విని- "నీకింక ఒకటి కొదువగా నున్నది. నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము. అప్పుడు పరలోకమందు నీకు ధనము కలుగును. నీవు వచ్చి నన్ను వెంబడింపుము" అని అతనితో చెప్పెను. | **22** | Now when Jesus heard these things, he said unto him, ***Yet lackest thou one thing: sell all that thou hast, and distribute unto the poor, and thou shalt have treasure in heaven: and come, follow me.*** **Prov 23:4, Matt 6:19, Luke 12:21, Luke 12:33, 1st Tim 6:9, Heb 13:5, Jam 5:2** |
| అతడు మిక్కిలి ధనవంతుడు గనుక ఈ మాటలు విని మిక్కిలి వ్యసనపడగా, | **23** | And when he heard this, he was very sorrowful: for he was very rich. |
| యేసు అతని చూచి- "ఆస్తి గలవారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము. | **24** | And when Jesus saw that he was very sorrowful, he said, ***How hardly shall they that have riches enter into the kingdom of God!*** **Matt 13:22, 19:23, Mark 10:23, 2 Tim 4:10** |
| ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుట కంటె సూది బెజ్జములో ఒంటె దూరుట సులభము" అని చెప్పెను. | **25** | ***For it is easier for a camel to go through a needle's eye, than for a rich man to enter into the kingdom of God.*** |
| ఇది వినిన వారు - "ఆలాగైతే ఎవడు రక్షణ పొందగలడు" | **26** | And they that heard it said, Who then can be saved? |
| అని అడుగగా, ఆయన- "మనుష్యులకు అసాధ్యమైనవి దేవునికి సాధ్యములు" అని చెప్పెను | **27** | And he said, ***The things which are impossible with men are possible with God.*** |
| పేతురు - ఇదిగో మేము మాకు కలిగినవి విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమనగా, | **28** | Then Peter said, Lo, we have **left** all, and followed thee. Matt 4:20, 22, 19:27, Mark 1:18, 20, 10:28, Luke 5:11 |
| ఆయన- "దేవుని రాజ్యము నిమిత్తమై ఇంటి నైనను భార్య నైనను అన్నదమ్ముల నైనను తలిదండ్రుల నైనను పిల్లల నైనను విడిచిపెట్టిన వాడెవడును ఇహమందు | **29** | And he said unto them, ***Verily I say unto you, There is no man that hath left house, or parents, or brethren, or wife, or children, for the kingdom of God's sake,*** |
| చాలరెట్లును, పరమందు నిత్యజీవమును పొందకపోడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" అని వారితో అనెను. | **30** | ***Who shall not receive manifold more in this present time, and in the world to come life everlasting.*** |
| ఆయన తన పన్నెండు మంది శిష్యులను పిలిచి "ఇదిగో యెరూషలేమునకు వెళ్ళుచున్నాము.మనుష్య కుమారుని గూర్చి ప్రవక్తల చేత వ్రాయబడిన | **31** | Then he took unto him the twelve, and said unto them, ***Behold, we go up to Jerusalem, and all things that are written by the prophets concerning the Son of man shall be*** |

| | | |
|---|---|---|
| మాటలన్నియు నెరవేర్చబడును. | | ***accomplished.*** |
| ఆయన అన్యజనుల కప్పగింపబడును వారు ఆయనను అపహసించి అవమానపరచి ఆయన మీద ఉమ్మివేసి, | **32** | ***For he shall be delivered unto the Gentiles, and shall be mocked, and spitefully entreated, and spitted on:*** **Job 30:10, Isa 50:6, Isa 53:3, Matt 26:67, 27:30** |
| ఆయనను కొరడాలతో కొట్టి చంపుదురు. మూడవ దినమున ఆయన మరల లేచును" అని చెప్పెను. వారు ఈ మాటలలో ఒకటైనను గ్రహింపలేదు, | **33** | ***And they shall scourge him, and put him to death: and the third day he shall rise again.*** **Matt 16:21, 17:23, 20:19, Mark 8:31, 9:31, 10:34, Luke 9:22, 24:7 Matt 16:21, 17:23, 20:19, 26:61, 27:63, Mark 8:31, 10:34, Luke 9:22, 24:7, John 2:19** |
| ఈ సంగతి వారికి మరుగుచేయబడెను గనుక ఆయన చెప్పిన సంగతులు వారికి బోధపడలేదు. | **34** | And they understood none of these things: and this saying was hid from them, neither knew they the things which were spoken. |
| ఆయన యెరికో పట్టణమునకు సమీపించినప్పుడు ఒక గ్రుడ్డివాడు త్రోవపక్కనకూర్చుండి బిక్షమడుగు కొనుచుండెను. | **35** | And it came to pass, that as he was come nigh unto Jericho, a certain blind man sat by the way side begging: |
| జనసమూహము దాటి పోవుచున్నట్టు వాడు చప్పుడు విని- ఇది ఏమని అడుగగా, వారు నజరేయుడైన | **36** | And hearing the multitude pass by, he asked what it meant. |
| యేసు ఈ మార్గమున వెళ్ళుచున్నాడని వానితో చెప్పిరి. | **37** | And they told him, that Jesus of Nazareth passeth by. |
| అప్పుడు వాడు - "యేసూ, దావీదు కుమారుడా నన్ను కరుణించుము" అని కేకలు వేయగా, | **38** | And he cried, saying, Jesus, thou **son** of David, have mercy on me. Matt 9:27, 15:22, 20:30, Mark 10:47 |
| ఊరకుండుమని ముందర నడుచుచుండిన వారు వానిని గద్దించిరి గాని, వాడు మరి ఎక్కువగా - "దావీదు కుమారుడా, నన్ను కరుణించుము" అని కేకలు వేసెను. | **39** | And they which went before rebuked him, that he should hold his peace: but he cried so much the more, Thou son of David, have mercy on me. |
| అంతట యేసు నిలిచి అతనిని ఆయన దగ్గరకు తీసుకొని రమ్మనెను. అతడు దగ్గరకు వచ్చినప్పుడు, | **40** | And Jesus stood, and commanded him to be brought unto him: and when he was come near, he asked him, |
| ఆయన "నేను నీకేమి చేయ గోరుచున్నావు" అని అడుగగా, వాడు - ప్రభువా, చూపు పొంద గోరుచున్నాను అనెను | **41** | Saying, ***What wilt thou that I shall do unto thee?*** And he said, Lord, that I may receive my sight. |
| యేసు "చూపు పొందుము. నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను" అని వానితో చెప్పెను. | **42** | And Jesus said unto him, ***Receive thy sight: thy faith hath saved thee.*** **Matt 9:22, 9:29, Mark 5:34, 10:52, Luke 7:50, 8:48, 17:19** |
| వెంటనే వాడు చూపు పొంది దేవుని మహిమ పరచుచు ఆయనను వెంబడించెను. ప్రజలందరు అది చూచి దేవుని స్తోత్రము చేసిరి. | **43** | And immediately he received his sight, and followed him, glorifying God: and all the people, when they saw it, gave praise unto God. |